క్లుప్తంగా

టీబీ వ్యాధిగ్రస్తులకు దాతల చేయూత



రాజోళి: మండల కేంద్రంలో స్థానిక పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ మధుబాబు ఆధ్వర్యంలో టీబీ వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు బియ్యం, కంది పప్పు, మంచినూనె, బిస్కట్లు, సబ్బులు ఇతర వస్తువులు దాతలు అందచేశారు. ప్రభుత్వం నుంచి ఆర్థికసాయంతో పాటు, దాతలు అందించే సాయం మరిచిపోలేమని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు నిషాక్, చేనేత శ్రామిక సేవా సమితి సభ్యుడు వీరేష్, టైలర్ శ్యాం, శాంతయ్య, రామకృష్ణ, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ

మానవపాడు: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్న గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని డాక్టర్ రిజ్వానా తాన్విర్ అన్నారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న వ్యాక్సిన్ కార్యక్రమంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామాలలో వైద్య సిబ్బంది దీర్ఘకాలిక రోగులను ఎప్పటికప్పుడు పరిశీలించి వారికి మందులను పంపిణీ చేయాలన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సత్యనారాయణ, చంద్రన్న, తిరుమల్‌రావు, ఏఎన్‌ఎంలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు దుమ్ముతో పంటలు నష్టం

రాజోళి: ఆరు వరుసల రహదారి వేసే క్రమంలో తిరుగుతున్న టిప్పర్లు, లారీల వల్ల రోడ్ల పక్కనే ఉన్న పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని, సీపీఎం మండల కార్యదర్శి విజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజోళి-వడ్డేపల్లి మధ్య ఆరు లైన్ల రహదారి పనుల కోసం వడ్డేపల్లి నుంచి ఎర్ర మట్టిని తరలింపులో టిప్పర్లు అధిక మొత్తంలో తిరుగుతుండటంతో రోడ్డుపైన దుమ్ము పంటలపై పడి పూర్తిగా దెబ్బతింటున్నాయని వాపోయారు. రోడ్డుపై ట్యాంకర్లతో నీటిని పోయాల్సి ఉండగా, నామమాత్రంగా మాత్రమే పోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దుమ్ము లేవకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో లక్ష్మణ్,రాజు, దేవరాజు పాల్గొన్నారు.

నేడు కార్యకర్తల సమావేశం

కేటీదొడ్డి: మండలంలోని ఇర్కిచేడులో ఆదివారం వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ గద్వాల మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తునట్లు శనివారం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ అతికూర్ రహిమాన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆన్‌లైన్ సెంటర్ ప్రారంభం

కేటీదొడ్డి: మండల కేంద్రంలోని శ్రీనివాస ఆన్‌లైన్ సెంటర్‌ను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గొంగ్లళ్ల రంజిత్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని నిర్వాహకుడు శ్రీనాథ్‌కు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, అవనిశ్రీ, రంగస్వామి, అంజి, భీమన్న పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

మానవపాడు: మండల కేంద్రంలో ఉన్న బార్బర్ దుకాణాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేశారు. మొత్తం 9 దుకాణాలకు విద్యుత్ బకాయిలు ఉన్నాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం నాయకులకు వివరించారు. దీంతో ఆ సంఘం నాయకుల చొరవతో జిల్లా విద్యుత్ అధికారులతో మాట్లాడటంతో సమస్య పరిష్కరించారు. అనంతరం అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

నేడు ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన

పెబ్బేరు: మండలంలోని రంగాపూర్‌లో చింతల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధ్వజ స్తంభం, గండదీప, బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. గ్రామంలో మూడు రోజులు కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఆదివారం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, వేద పారాయణం, చతుస్థానార్చన, నిత్య పూర్ణహుతి, శాత్తుమైరై, తీర్థప్రసాద వితరణ, సోమవారం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, వేదపారాయణం, చతుస్థానార్చన, మహాకుంభా వాహము, చక్రాబ్జా మండలారాధన, మూల మన్రహనం, నిత్య పూర్ణహుతి ఉంటాయన్నారు. మంగళవారం వేదపారాయణ, చతుస్థానార్చన, క్షీరాధివాసం, సుదర్శన నారసింహా సహిత లక్ష్మీవేంకటేశ్వర హవనం, ఫిబ్రవరి 1న బుధవారం గర్తపూజ అనంతరం మహాయంత్ర స్థాపన, బొడ్రాళ్ల ప్రతిష్ఠ, ద్వారాలపాలక, నవగ్రహ, గణపతి, నాగ, తదితర పూజలు ఉంటాయన్నారు.

హోరాహోరీగా అంతర్రాష్ట్ర క్రీడా పోటీలు

● కబడ్డీ విజేత ప్యాపిలి జట్టు



ఆర్థికసాయం అందజేస్తున్న ప్రదీప్‌రెడ్డి



బాస్కెట్ బాల్ పోటీలో తలపడుతున్న తూర్పు గోదావరి, చిత్తూరు జిల్లా క్రీడాకారులు

అయిజ: మండలంలోని ఉత్తనూరులో నిర్వహిస్తున్న ధన్వంతరి లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మెన్, ఉమెన్ బాస్కెట్‌బాల్ పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు శనివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి, చిత్తూరు జిల్లాల బాలికల జట్లు తలబడ్డాయి. బాస్కెట్‌బాల్ పోటీలను తిలకించేందుకు ఉమ్మడి రాష్ట్రాల నుంచి క్రీడాకారులు తరలివచ్చారు. మొత్తం 18 జట్లు పోటీపడనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. క్రీడా అభిమానులు చప్పట్లు కొడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

తొత్తినోనిదొడ్డిలో ..

మండలంలోని తొత్తినోనిదొడ్డిలో గుండ్ల భీమరాయస్వామి జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అంతర్రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ హోరాహోరీగా సాగింది. మొదటి బహుమతిని ప్యాపిలి, రెండో బహుమతి విజయవాడ, మూడో బహుమతి గోనెగండ్ల, నాల్గో బహుమతిని తొత్తినోనిదొడ్డి వృషభరాజములు గెలుచుకున్నాయి.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

పశు సంపదను కాపాడుకుందామని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తనయుడు, వైఎస్‌ఆర్ సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు ప్రదీప్‌రెడ్డి అన్నారు. ధన్వంతరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా అంతర్రాష్ట్ర స్థాయి వృషభరాజుల బల ప్రదర్శన (బండలాగు పోటీలు)ను ప్రదీప్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరలు, ఉత్సవాలు భావి తరాల వారికి చరిత్రను తెలుపుతాయని పేర్కొన్నారు. బండలాగు పోటీల్లో గాయపడిన ఎద్దు చికిత్స కోసం రైతుకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఉత్సవాలలో భాగంగా ఆలయంలో అర్చకులు స్వామివారికి చక్రస్నానం, ధ్వజావరోహణం, పుష్పయాగం, ఏకాంతసేవ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఉచిత విద్యుత్ సరఫరా చేయాలి



వడ్డేపల్లి వినతిపత్రం అందజేస్తున్న రాంచంద్రారెడ్డి, నాయకులు

శాంతినగర్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయానికి సీఎం కేసీఆర్ 24 గంటల పాటు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి అన్నారు. వ్యవసాయ మోటార్లకు విద్యుత్ అంతరాయంపై బీజేపీ ఆధ్వర్యంలో వడ్డేపల్లి సబ్‌స్టేషన్ అధికారులకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ప్రస్తుతం కరెంట్ కోతలు విధిస్తూ 12 గంటలు కూడా విద్యుత్ సరఫరా చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అయితే యాసంగిలో సాగు చేసిన పంటలు ఎండిపోక తప్పదన్నారు. సామాన్య ప్రజలకు కూడా విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి దోపిడీకి పాల్పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి రైతులకు 24 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయాలని లేని పక్షంలో విద్యుత్‌శాఖ కార్యాలయాల ముందు రైతులతో కలిసి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్, రాజోళి మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు హరికృష్ణ, బీకే శ్రీను, ఆంజనేయులు, అశోక్, అయ్యరాజు, వెంకటేష్, మేఘనాథ్ రెడ్డి, రవి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం



మాట్లాడుతున్న సీడీపీఓ కమలాదేవి

మల్దకల్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సీడీపీఓ కమలాదేవి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సభ్యులు ప్రకాష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలపై వేధింపులు, ఆకృత్యాలు, హింసలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు వారు పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించారు. బడిఈడు పిల్లలతో రైతులు పొలాల పనులు చేయించుకోవడం నేరమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్‌లింగం, రామాంజనేయులుగౌడ్, నర్సింహులు, గోవర్ధన్‌శెట్టి, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, తిమ్మోతి, శ్రీనాథ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సవారప్పస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



సవారప్పస్వామి ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

మల్దకల్ : మండలంలోని దాసరిపల్లె గ్రామ సమీపంలోని అడివి ఆంజనేయస్వామి ఆలయంలో మౌన దీక్ష చేస్తున్న సవారప్ప స్వామిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆంజనేయస్వామి ఆలయంలో 41 రోజుల పాటు మౌన దీక్షలో ఉన్న సవారప్పస్వామి శనివారం దీక్ష విరమణకు ఎమ్మెల్యే హాజరయ్యారు. స్వామి వారికి పాదపూజ నిర్వహించి ఆశీర్వాదం పొందారు. అంతకుముందు ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భరత్ కుమార్‌రెడ్డి, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



అలంపూర్ రూరల్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ ప్రసూన రాణి అన్నారు. మండలంలోని ఉట్కూర్‌లో గర్భిణుల ఇళ్లను మండల ఆరోగ్య విస్తరణాధికారి లక్ష్మీకాంత్‌తో కలిసి ఆమె సందర్శించారు. గర్భిణులు తీసుకోవల్సిన ఆరోగ్య విషయాలపై సిబ్బందికి సూచనలు సలహాలను అందజేశారు. పౌష్టికాహారం గర్భిణులు తరుచుగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న ఐఎఫ్‌టీయూ సభ్యులు

రాజోళి: తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్(ఐఎఫ్‌టీయూ)ఆధ్వర్యంలో ఈ నెల 30న నిర్వహించనున్న చలో ఎస్పీడీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీమ్ బాషా కోరారు. శనివారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్, కరపత్రాన్ని వారు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కేజీబీవీ పాఠశాలల్లో పని చేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్‌ను రెగ్యులైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్న అందరు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ వర్కర్లు సుధా, సుభాషిణి, మహేశ్వరి, భూదేవి, యశోద, మార్తమ్మ, జ్యోతి, అరుణ, శ్వేత పాల్గొన్నారు.

అయిజ: కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ రెగ్యులైజేషన్ కోసం ఈనెల 30న నిర్వహించనున్న చలో ఎస్పీడీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి కార్తీక్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీమ్ పాషా కోరారు. శనివారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాయలం భవనం ఎదుట కరపత్రాలు, పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ వర్కర్లు సుధ, సుభాషిని, మహేశ్వరి, భూదేవి, యశోద, మాధవి, అనురాధ, జయమ్మ, మార్తమ్మ, లక్ష్మిదేవి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్: వడ్డేపల్లి కేజీబీవీ పాఠశాల నాన్ టీచింగ్ ఉపాధ్యాయులతో కలిసి పట్టణంలో కరపత్రాలను ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్ శనివారం విడుదల చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీమ్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఆదిశిలాక్షేత్రంలో ప్రత్యేక పూజలు



శ్రీధర్‌గౌడ్‌ను సత్కరిస్తున్న ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు

మల్దకల్: ఆదిశిలా క్షేత్రం స్వయంభు లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి, అర్చకులు రమేషాచారి, మధుసూదనాచారి, రవిచారిలు ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అర్చకులు అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చైర్మన్ ప్రహ్లాదరావు స్వామి వారి విశిష్టతలను వారికి వివరించి శాలువాతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఆయన వెంట గీత కార్మిక సంఘం నాయకులు హరిప్రసాద్‌గౌడ్, కిశోర్‌గౌడ్, నారాయణగౌడ్, మురళీధర్‌గౌడ్, రవీందర్‌గౌడ్, కేశన్నగౌడ్, వెంకటేష్‌గౌడ్ ఉన్నారు.

సీఆర్పీల క్యాలెండర్ ఆవిష్కరణ



సీఆర్పీల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ సిరాజుద్దీన్

గద్వాల: జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో శనివారం సీఆర్పీల నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి సిరాజుద్దీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యా అభివృద్ధిలో సీఆర్పీల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో సీఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంఏ సమి, ప్రధాన కార్యదర్శి గోపాల్, కోశాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

ధరూరు: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను అందరికి అందించాలని కోరుతూ ఫిబ్రవరి 1వ తేదీ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ మండల నాయకులు వెంకటేష్, అశోక్‌లు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో వారు పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. రాష్ట్రంలో ఉన్న 20 లక్షల మంది కార్మికులు ఉండగా కేవలం 12 వేల మంది కార్మికులకు మాత్రమే లేబర్ కార్డులు ఉన్నాయన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో రాజు, మద్దిలేటి, దావీదు, రవి, దరెప్ప, విల్సన్ బాబు, పర్మ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల విద్యా సామర్థ్యంపై దృష్టి



అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిదండ్రులతో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ నాగరాణి

గట్టు: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల విద్యా సామర్థ్యంపై దృష్టి సారించినట్లు సూపర్‌వైజర్ నాగరాణి అన్నారు. శనివారం గట్టు, గొర్లఖాన్‌దొడ్డి, మండల కేంద్రంలోని 4, 5వ అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈసీసీ డే (పూర్వ ప్రాథమిక విద్య అభివృద్ధి దినోత్సవం) సందర్భంగా అంగన్‌వాడీ పరిధిలోని తల్లిదండ్రులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ విద్య చదువుతున్న చిన్నారుల విద్యా సామర్థ్యాలను వారి తల్లిదండ్రులకు వివరించారు. పూర్వ ప్రాథమిక విద్యను పొందుతున్న చిన్నారులకు భాష పరిచయం, మంచి అలవాట్ల వర్క్‌బుక్ క్రియేటివిటీ, యాక్టివేట్ పుస్తకాలు, తెలుగు, ఆంగ్లం, పూర్వగణితం, సైన్స్ వంటి పుస్తకాలను డిపార్టుమెంట్ ద్వారా సరఫరా చేశామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వెంకట్రావమ్మ, రాజేశ్వరి, సుజాతమ్మ, తల్లిదండ్రులు హాజరయ్యారు.

పాఠ్య ప్రణాళికపై చర్చ



కేటీదొడ్డిలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

కేటీదొడ్డి: మండలంలోని పాగుంట ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం స్వాతి అధ్యక్షతన శనివారం కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐఈసీ విద్యా విధానంలో బోధన, ఎఫ్‌ఎల్‌ఎం పీరియడ్ ప్లాన్స్, పాఠ్యాంశాల ప్రణాళికపై చర్చించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్వేత, రాకేష్, నర్సింహులు, సీఆర్పీలు సీతంనాయుడు, యుగందర్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మోడల్ తరగతులు నిర్వహిస్తున్న సీఆర్పీలు

ధరూరు: విద్యార్థులకు అర్థమయ్యే తరహాలో విద్యా బోధన ఉండాలని సీఆర్పీలు చిరంజీవి నాయుడు, షేక్షావలి, కేకే నాయర్‌లు అన్నారు. శనివారం మండలంలోని మార్లబీడు గ్రామంలోని పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డెమో క్లాసులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఐఈసీ మండల కో ఆర్డినేటర్ వెంకటేష్, సీఆర్పీ బతుకన్న, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

అమరచింత: నిరుద్యోగ భృతికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం నాయకులతో కలిసి సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పెట్టిన రైతు రుణమాఫీ, డబుల్ బెడ్రూంలు,దళితులకు మూడెకరాలు, ఇంటికో ఉద్యోగం అంటూ ప్రజలను మోసం చేసిన సీఎం కేసీఆర్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. నిరుద్యోగులకు నెలకు ఇస్తానన్న రూ.3106 నిరుద్యోగ భృతికి మాత్రం నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. సమావేశంలో ప్రతాప్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధులో పేదలకు ప్రాధాన్యం కల్పించాలి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌మాదిగ

అలంపూర్: దళితబంధులో పేదలకు ప్రాధాన్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ కోరారు. శనివారం అలంపూర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకానికి అట్టడుగున ఉన్న దళితులను గుర్తించి వారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆర్థిక పరిస్థితుల ఆధారంగా నిజమైన వారికి అవకాశం కల్పించాలన్నారు. వితంతువు, వికలాంగుల పింఛన్, వృద్ధాప్య పింఛన్ల ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కాని దళితుల్లో అట్టడుగున ఉన్న వారికి ప్రభుత్వం ద్వారా లబ్ధి జరగడం లేదన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పేదలకు చేరినప్పుడే లక్ష్యం నెరవేరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన మార్గదర్శకాలను అమలు చేయాలన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. నిరుపేదలకు లబ్ధి చేకూరేలా మార్గదర్శకాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 3న కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గెర హుసేన్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ మాదిగ, నాయకులు కిషోర్, పరుశురాములు, దుబ్బన్న, కృష్ణ, పుష్పరాజ్, రాముడు, సుందర్, ఎస్ కృష్ణ, శ్రీను తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు



మాట్లాడుతున్న డాక్టర్ ప్రసూనరాణి

అలంపూర్ రూరల్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు అయ్యే అవకాశం ఉంటుందని డాక్టర్ ప్రసూన రాణి అన్నారు. మండలంలోని క్యాతూర్ పీఎచ్‌సీలో వైద్య సిబ్బంది సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి సేవలు అందించాలని సూచించారు. రోగుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలన అధికారి బాలీశ్వరయ్య మాట్లాడుతూ ఈ నెల 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు వార్డు సభ్యుల సహాయంతో కూడళ్లలో కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. సమావేశాలు నిర్వహించి ఉపన్యాసాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు అన్ని ఉన్నత పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలని కోరారు. కుష్టు వ్యాధి నివారణకు ఉచితంగా చికిత్స అందిస్తామన్నారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణాధికారి లక్ష్మీకాంత్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా ముందుకెళ్దాం



నియోజకవర్గ అధ్యక్షుడు తులసిరాజ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్: కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ముందుకెళ్లాలని నారాయణపేట జిల్లా అధ్యక్షుడు వాకిటిశ్రీహరి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గ్రామాల్లో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఫిబ్రవరి 6 తేదీ నుంచి చేపట్టనున్న హాత్‌సే హాత్‌జోడో యాత్రను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్ మాట్లాడుతూ.. అనంతరం మక్తల్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు తులసీరాజ్‌యాదవ్‌కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యం తీసుకొద్దాం

అమరచింత: నిరంకుశ పాలన నుంచి మళ్లీ ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చేందుకు మరోమారు పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికులుగా పని చేయాలని టీపీసీసీ సహాయ కార్యదర్శి కేశం నాగరాజ్‌గౌడ్, పేట డీసీసీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి అన్నారు. మండలంలోని మిట్టనందిమళ్ల గ్రామంలో శనివారం హాత్‌సేహాత్ జోడో అభియాన్ యాత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం వైఫల్యాలు, కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అయ్యుబ్‌ఖాన్, నర్సింహులు మహేందర్ రెడ్డి, ప్రశాంత్‌బాబు పాల్గొన్నారు.